విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 18 నవంబరు 2025 8 పేజీలు

- రిటైల్ మార్కెట్‌లో ఒక గుడ్డు ధర రూ.7
- వారంలో ఎగబాకిన ధర
- చికెన్ కన్నా గుడ్డు రేటు పైపైకి
- వినియోగదారుల ఆందోళన

'గుడ్లు' తేలేస్తున్నారు..!

విశాలాంధ్ర - సంతమాగులూరు : కోడిగుడ్డు ధర కొండెక్కింది. రోజురోజుకూ గుడ్డు ధర పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రిటైల్ ఒక్క గుడ్డు ధర రూ.7లకు చేరింది. వారంలో రోజుకు రూ.20 పైసల నుంచి రూ.30 పైసల చొప్పున ధర పెరుగుతూ వచ్చింది. సోమవారం ధరలను చూస్తే వంద గుడ్లకు రూ.6.35 పలుకుతోంది. దీంతో బాపట్ల, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా బహిరంగ మార్కెట్‌లోనూ, కిరాణ దుకాణాల్లో గుడ్డు ఒక్కంటి గాను రూ.7లకు అమ్మాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.

- కానరాని కార్తీకమాసం ఎఫెక్ట్..

ప్రతి సంవత్సరం మాదిరిగానే కార్తీక మాసంలో గుడ్డు వినియోగం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ధర పెరగడం పరిపాటిగా మారిందని చెప్పొచ్చు.ఈ నెలలో ఎక్కువ శాతం మంది హిందువులు కార్తీకమాసం ఆచరిస్తుంటారు. అదేవిధంగా అయ్యప్ప, శివ, దుర్గమ్మ తదితర స్వామి వార్ల మాలధారణతో దీక్షలు స్వీకరించిన వారు కూడా మాంసం, గుడ్డు వంటి వాటికి దూరంగా ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో గుడ్డు గణనీయంగా పెరగడం వినియోగదారులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

- ఉత్పత్తి తక్కువగా ఉండటమేనా..

గుడ్డ ఉత్పత్తి తక్కువగా ఉండడంతో మంచి ధర పలుకుతుందని ఫారం రైతులు, హెూల్‌సేల్ దుకాణాదారులు పేర్కొంటున్నారు. దీంతోపాటు గతంలో కోడి పిల్లల ఉత్పత్తి తక్కువగా ఉండడం, చాలా వరకు పిల్లలు వివిధ రోగాల బారిన పడి మృతి చెందడంతో గుడ్డు పెట్టె కోళ్లు తక్కువగా ఉడడం వలన దిగుబడి తగ్గిందని తెలుస్తోంది. దీంతో హెూల్‌సెల్ ధరనే గుడ్డు ఒక్కంటికి రూ.7లకు పెరగడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. పెరిగిన ధరలతో గుడ్లను తినేదానికంటే చికెన్ తినడం మంచిదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

- చికెన్ ధరలు తగ్గినా...

చికెన్ ధరలు తగ్గినప్పటికీ గుడ్ల ధరలు మాత్రం పైపైకి ఎగబాకుతున్నాయి. కార్తీకమాసం కంటే ముందు చికెన్ ధర కిలో రూ.230 నుంచి రూ.240 వరకు ఉండేది. ప్రస్తుతం కిలోకు రూ.60 నుంచి రూ.40 మేర తగ్గింది. ఈ ఏడాది చాలా వరకు బాయిలర్ కోళ్లు బర్డ్‌ఫ్లూతో పాటు వివిధ రోగాల బారిన పడి వేలాదిగా చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో చాలా వరకు ఫారం రైతులు గుడ్లు పెట్టె పిల్లలను పెంచేందుకు మిగతా 2 లో ...

రూ.3,704 కోట్ల పెట్టుబడులు

- 5 వేల మందికిపైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- విశాఖ సీఐఐ సదస్సుతో జిల్లాకు లబ్ధి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు, 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖలో జరిగిన సీఐఐ సదస్సు ద్వారా 614 ఎంవోయూలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయి. అందులో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులతో 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేశ్ కి కృతజ్ఞతలు. చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. ఎన్నికల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం..కానీ 20 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

పిల్లల దత్తత చట్టబద్ధంగానే నిర్వహించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగానే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. మిషన్ వాత్సల్య పథకం కింద దత్తత ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి నవంబర్ మాసంలో దత్తత మాసోత్సవాలు జరుగుతాయన్నారు. గతంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత నిర్వహిస్తుండగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడిచే కారా ద్వారా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. చెత్త కుండీలు, చెత్త కుప్పలు, కాల్వలు, చిల్ల చెట్ల వద్ద పడవేసిన అనాధ శిశువులను శిశు గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. వారిని దత్తత ఇవ్వడానికి కారా ద్వారా ప్రక్రియ చేపడతామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ పిడి రాధా మాధవి పాల్గొన్నారు.

అద్దంకిని అభివృద్ధి చేస్తాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : ప్రజా ప్రయోజనం కొరకు అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. మంత్రులు పలు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. తొలుత అద్దంకి పట్టణం ద్వారకానగర్‌లో రూ.4.60 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రులు, కలెక్టర్ కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం మొక్కలు నాటారు. అద్దంకి పట్టణంలో రూ.7.25 కోట్లతో సిసి రహదారులు, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు విద్యుత్, పట్టణ పురపాలక శాఖ మంత్రులు కలిసి శంకుస్థాపన చేశారు. తదుపరి పసుమర్తిపాలెంలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని, శ్రీ ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కొరకు రూ.25 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అసిస్ట్, ఎన్ఆర్ఈ డిసిపిపి సంస్థల సహకారంతో

230 సైకిళ్లను విద్యార్థుని విద్యార్థులకు మంత్రులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం 60 మంది నిరుపేదలకు ఇంటి నివాస స్థలాల పట్టాలను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పి సెల్ కింద రూ.50 లక్షల నిధులను 60 డ్వాక్రా సంఘాలకు మంత్రులు కలిసి పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వ పాలనలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని మంత్రి చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల కాలనీలలో రహదారులు, కాల్వల నిర్మాణానికి రూ.3.5 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు.

అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్య లేకుండా నూతన బైపాస్ ఏర్పాటుకు రూ.18 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. అలాగే చెరువు కట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిని కోరారు. చెరువు కట్టపై నివాసం ఉంటున్న వారందరికీ ఇంటి నివాస స్థలాలు పంపిణీ చేస్తున్నామని, వారి ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల నిధులు ఇస్తామన్నారు. వారికి ఇచ్చిన కేటాయించిన ప్రాంతంలో నివాసయోగ్యంగా రహదారులు, విద్యుత్, తాగునీరు, కాల్వలు వంటి అన్ని సదుపాయాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. టిడ్కో గృహాలు 90 శాతం పూర్తికాగా, పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్లతో పూర్తి చేయించి త్వరలోనే గృహ ప్రవేశాలు చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, మెప్మా పీడీ సత్య ఆనంద్ పాల్, అద్దంకి మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ పాల్గొన్నారు.

జూన్ నాటికి టిడ్కో గృహాలు పూర్తి

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన టిడ్కో గృహాలను రానున్న ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. అద్దంకిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలందరి కలలు సహకారం చేస్తుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉండడంతో ఆర్థిక సమస్యలు తలెత్తాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తన అనుభవ జ్ఞానంతో సమర్థంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చెత్త కుప్పలు 85 లక్షల టన్నులు ఇప్పటికే తొలగించామని, త్వరలో అన్నిటిని తొలగించి పర్యావరణ పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రూ.6 కోట్ల నిధులతో అద్దంకి పట్టణ చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

'గుడ్లు' తేలేస్తున్నారు..!

(మొదటిపేజీ తరువాయి)

ఆసక్తి చూపలేదు. దీంతో గతంలో చికెన్ ధరలు పెరిగాయి. తాజాగా గుడ్ల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి. చాలా మంది ఫారం రైతులు బర్డ్‌ఫ్లూ వైరస్ పూర్తిగా తగ్గిన తర్వాతనే పిల్లలను తెచ్చి పెంచడం ప్రారంభించారు. దీంతో ఆ పిల్లలు పెరిగి, గుడ్లు పెట్టేందుకు కొంత సమయం పడుతుంది. ఈ క్రమంలో ఉన్న కోళ్ల ద్వారా గుడ్లు తక్కువగా వస్తుండటంతో డిమాండ్ ఏర్పడి ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభం కావడంతో గుడ్డు వినియోగం పెరిగిందని చెప్పాలి. అదీగాక చల్లదనంలో గుడ్డు నిల్వ చేసేందుకు వీలుగా ఉంటాయని తెలుస్తోంది. ఈ కారణంగా గుడ్లకు మంచిరేటు వస్తుందని ఫారం రైతులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే ఈ గుడ్లను కొనుగోలు చేసి తినే ప్రజలు మాత్రం వామ్మో గుడ్డు ఏడు రూపాయలా అని గుడ్లు తేలేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటనపై రూపొందించిన వాల్ పోస్టర్స్‌ను సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, మార్కెటింగ్ శాఖ ఏడి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారథి, శ్రీమతి కళావతి, మార్క్ ఫెడ్ డి ఎం హరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-కొమరోలు : పొదిలిలో నిర్వహించిన జిల్లాస్థాయి ఒకేషనల్ స్కిల్ కాంపిటీషన్స్‌లో రాజుపాలెం కేజీబీవీ విద్యార్థినిలు మంచి ప్రతిభ కనపరచి బహుమతులు గెలుపొందినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ రోజ్ సులోచన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపాలెం కేజీబీవీ విద్యార్థినిలు బ్యూటీ, వెల్నెస్ ట్రేడ్‌లో, జెస్సీ ప్రియ, శరణ్య, అలేఖ్య, పరమేశ్వరిలు ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. విజయవాడలో ఈ నెల 21న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ ఆర్. స్వప్న, గెలుపొందిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ రోజ్ సులోచన అభినందించారు.

పంచముఖ శివలింగాన్ని దర్శించుకున్న భక్తజనం

విశాలాంధ్ర-టంగుటూరు : కార్తీక మాస ఆఖరి సోమవారం కావడంతో టంగుటూరు మండలం జమ్మలపాలెం గ్రామములో ఉన్న 100016 పంచముఖ శివలింగాలను భక్తులు అధిక సంఖ్య దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మానందం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

తుమ్మల చెరువు హైస్కూల్‌కు బస్సు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు హైస్కూల్‌కు బస్సు ఏర్పాటు చెయ్యాలని సోమవారం మీకోసం కార్యక్రమంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్‌కు సోమవారం ఎంపీజే నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీజే నాయకులు మాట్లాడుతూ తర్లుపాడు మండల పరిసర గ్రామాలు విద్యార్థిని, విద్యార్థులు తుమ్మలచెరువు జడ్పీ హైస్కూల్‌కు రావాలంటే మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా సీత నాగులవరం, సూరేపల్లి, కేతగుడిపి, బుడ్డ పల్లి, జగన్నాథపురం వంటి గ్రామస్తుల విద్యార్థులకు తుమ్మల చెరువు మీదుగా ఆర్టీసీ బస్సును తిప్పవలసిందిగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజే) తరపున ఆర్టీసీ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చి దాదాపు నెల కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం మీకోసం కార్యక్రమంలో ఇంఛార్జి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎంపీజే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో తుమ్మల చెరువు హైస్కూల్ వెళ్లలేక మానుకొనవలసిన పరిస్థితి ఉందని, ఈ దారిలో విష కీటకాలు కూడ ఉన్నందున మార్కాపురం నుంచి తాడివారి పల్లికు వెళ్లే బస్సును ఈ గ్రామాల మీదుగా తిప్పాలని, ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు పి.మహబూబ్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

కవి సమ్మేళనం, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కవిసమ్మేళనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆయుర్వేదం హాస్పటల్ వైద్యులు షరీఫ్ శ్రీ చైతన్య స్కూల్ తెలుగు టీచర్ జి.అరవింద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే 'కందుల' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కొనకనమిట్ల : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 57వ జన్మదిన వేడుకలు సోమవారం మార్కాపురం పట్టణంలోని ఆయన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబూరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషాపతి నాయుడు, వెలిగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి పొదిలి ఏఎంసి వైస్ చైర్మన్ పందిటి తిమోతి, తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్ బూన్, ముప్పా కాటమరాజు, రేగడిపల్లి చిన్నారి కట్ల సొసైటీల అధ్యక్షులు కనకము నరసింహారావు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పరికుటి వెంకటరామిరెడ్డి, వై వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, టిడిపి సాంస్కృతిక విభాగం నాయకులు కే సొల్మన్ బాపతి కృష్ణారెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి కిలారి బొంతయ్య భీమాంజనేయరెడ్డి కోడె గురవయ్య కేశవులు గంటా రమణారెడ్డి, పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

కుష్టు వ్యాధిపై అవగాహన సర్వే

విశాలాంధ్ర-పొన్నలూరు : కుష్టు వ్యాధిపై స్థానిక సచివాలయంలో సోమవారం డాక్టర్ రవికిరణ్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామాలలో కుష్టు వ్యాధిపై అవగాహన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించి వారికి మందులు అందించడానికి సర్వే కొనసాగుతుందని అన్నారు. చర్మంపై తెలుపు ఎరుపు లేదా రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దు బారి మచ్చలు ఉండటం, చెవులపై బొడిపెలు కలిగి ఉండటం, నరాలలో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం సెంటర్లో మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవస్వామి కొలుపులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామంలో చెన్నకేశవులు స్వామి కొలుపులు సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచి దారపనేని కొండబాబు ఆహ్వానం మేరకు మండల టిడిపి నాయకులు కొలుపులలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య పాల్గొన్నారు.

పెట్టుబడుల సునామీతో

రుజువైన రైజింగ్ ఆంధ్రా సత్తా

- ఐదేళ్లలో పైసా తీసుకురాలేని వైసీపీవి పనికిరాని విమర్శలు
- విశాఖ సదస్సు ద్వారా రాష్ట్రాభివృద్ధికి బలమైన బ్లూ ప్రింట్
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : విశాఖ సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మరోసారి రుజువైందని, అయిదేళ్లలో పైసా తీసుకురాని వైకాపా వాళ్లు దానిపై చేసే పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన బ్లూప్రింట్ ఇచ్చిన ఇలాంటి కార్యక్రమంపైనా బ్లూ మీడియా విషం కక్కడం విషాదకరమని మండిపడ్డారు. 12 ప్రధాన రంగాల్లో 13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందుకు సంతోషించాల్సింది, సంబరాలు చేయాల్సింది పోయి చౌకబారు విమర్శలు చేయడం వైకాపా దివాళాకోరు, దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కూటమి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన 20లక్షల ఉద్యోగాలకు మించిన ఫలితాలు వచ్చేలా జరుగుతున్న కృషిని ఓర్వలేని ఏడుపులని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబు అనే అయస్కాంతం ప్రపంచవ్యాప్త పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నంత వరకు ఇకపై ఏపీ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి కల్పన కోసం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. విశాఖ పెట్టుబడుల సదస్సుతో రాష్ట్ర ఆర్థిక జీవనాడిగా ఉన్న విశాఖకు బలమైన పునాది పడిందని, పెట్టుబడిదారుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం లక్షల కోట్ల పెట్టుబడులే అన్నారు. మంచి పాలన, ఆకర్షణీయ మైన విధానాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం... అన్నీ కలిసి అంతర్జాతీయ పెట్టుబడి దారులకు ఏపీని అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా నిలబెట్టాయని తెలిపారు. ఇదే సమయం లో అభివృద్ధి వికేంద్రీకరణపైనా కూటమి ప్రభుత్వం అత్యంత దృష్టి సారించిందని స్పష్టం చేశారు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ 3ప్రాంతాల ప్రత్యేకతలకు అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి సమతుల అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వివిధ రంగాల్లో పెట్టుబడులు రావడం వల్ల ప్రతి జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇదే వేగం కొనసాగితే ఏపీ దేశంలోనే పెట్టుబడులకు నంబర్ -1 డెస్టినేషన్ అవుతుంది విశ్వాసం వ్యక్తం చేశారు.

ఏవో అబ్దుల్ రహీంకు ఉత్తమ సేవా అవార్డు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా (ఏవో) పని చేస్తున్న ఎస్కె అబ్దుల్ రహీంకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస అవార్డు అందుకున్నారు. ఇటీవల కురిసిన ముంత తుఫాను సమయంలో మండలంలో వాగుల వద్ద అధికారులను ఏర్పాటు చేసి ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేసినందుకుగాను అవార్డును అందుకున్నారు.

వెలిగండ్ల ఎంపీడీవో గంగాధర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలం నూతన ఎంపీడీవో గా ఆర్ గంగాధర్ సోమవారం బాధ్యలు స్వీకరణ ఈయన కర్నూల్ జిల్లా డివిజనల్ పంచాయితీ ఆఫీసులో ఏవోగా పని చేస్తూ పదోన్నతిపై వెలిగండ్ల ఎంపీడీవోగా బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యలు సత్వరమే అమలు జరిగేలా కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవోను మండల పరిషత్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు మండల టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎంపీడీవో సురేష్ బాబుకు సత్కారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు మండల ఎంపీడీవో డి సురేష్ బాబు మెంతా తుఫాన్ లో ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించి నందుకు జిల్లా కలెక్టర్ రాజాబాబు నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం మండల స్థాయి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి ఈసీ ఈశ్వరి మండల పరిషత్ ఏవో శారద మండల కార్యదర్శులు సంఘ అధ్యక్షులు ఎన్ ప్రతాప్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు ఎన్ఆర్ఈజీఎస్ మండల పరిషత్ సిబ్బందిలు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస పూజలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు మండలంలోని పలు శివాలయాలు వివిధ ఆలయాల్లో సోమవారం ఘనంగా కార్తీక మాస చివరి సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా వేడుకలు జరిగినవి. స్థానిక గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు ఎస్ బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో శివ పార్వతి లకు ప్రత్యేక పూజలు సామూహిక కుంకుమ పూజలు ఎండోమెంట్ ఈవో ఎన్ నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమా మహేశ్వరరావు, కమిటీ సభ్యులు, దాతలు ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. అలాగే రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా కార్తీక మాస చివరి వేడుకలు జరిగినవి. గోదాసు చలమయ్య దంపతుల ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, తదితర ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు సోమరాజు పల్లి అనిల్ కుమార్ నిర్వహించారు. కార్తీక మాసం చివర వేడుకల్లో భాగంగా భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఎండోమెంట్ ఈవో ప్రసన్న లక్ష్మి దాతలు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన డిగ్రీ పరీక్షలు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల మరియు ఒమేగా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం సెమిస్టర్ డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం జరిగిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,హెల్త్ అండ్ హైజిన్ పరీక్షలకు మొత్తం 176 మందికి గాను 150 మంది హాజరైనట్లు 26 మంది గైర్హాజరు అయినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మూర్తి మహా లక్ష్మయ్య, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ఒమేగా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మూడో సంవత్సరం, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలకు మొత్తం 175 మందికి 152 మంది హాజరైనట్లు 23 మంది గైరహాజరు అయినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ నామా రవిచంద్ర, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి తెలిపారు.

బోయళ్ళ అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం సిఎస్‌పురం టీడీపీ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, ధర్మపత్ని శ్రీమతి స్వర్గీయ సావిత్రి, కుమారులు వెంకట సాయి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి అక్కయ్య మహాలక్ష్మమ్మలు అయ్యప్ప, శివ, వెంకటేశ్వర, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోయిళ్ళ నారాయణరెడ్డికి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్లు గుత్తి వెంకట రాజ, కావిటి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17వ తేదీ బోయిళ్ళ నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కొండా నరసింహులు, వరి కూటి నరసింహస్వామి, తోట రవి, నీరు కట్టు నాయబ్ రసూల్, కంబాల రోశయ్య స్వామి, ఒగూరి నరసింహారావు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక వసతులు సమకూర్చుకోవాలి

ఎంపీడీవో జీవీ కృష్ణారావు

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామాలలో మౌలిక వసతులు సమకూర్చుకోవాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామాలలో జరుగు స్వామిత్వ గ్రామసభలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు సర్వేయర్లు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చట్టబద్ధతగా నిర్వహించవలసిన రిజిస్టర్‌లను గ్రామసభల ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి కే వేణుగోపాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శిలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రెవెన్యూ అధికారులు విలేజ్ సర్వేయర్లు డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - తర్లుపాడు : తర్లుపాడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయిల సందేశాలు విద్యార్థిని, విద్యార్థులకు వివరించడం జరిగినది.అనంతరం గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, బాలికలకు స్కిప్పింగ్ పోటీలు, జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించడం జరిగినదని గ్రంథపాలకుడు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు అనగా 18వ తేదీ మంగళవారం గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, డస్టర్ గేమ్స్, స్కిప్పింగ్, పాటల పోటీలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 50 మంది విద్యార్థులు, మీర్జా పేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, మండల పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాహేలమ్మ, ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, విజయ, పాఠకులు, సందర్శకులు పాల్గొనడం జరిగినది.

చెప్టా నిర్మాణానికి షంషూర్ శంకుస్థాపన

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని స్థానిక న్యూ వాటర్ ట్యాంక్ మూడవ లైన్‌లో వాహనాలు వెళ్లడానికి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్న రోడ్డుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో చెప్ట నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ షంషూర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు డేరింగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా రహమతుల్లా, బూత్ ఇంచార్జ్ సలాం షేక్ ఖాజా మొహిద్దీన్, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడిగుంపల షేక్ నాయబ్ రసూల్, కందురోల్లపల్లి జిలాని, పఠాన్ ఖాజావలి, దిల్ దార్, షేకీబ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ క్రీడకు విద్యార్థిని సాక్షి ఎంపిక

విశాలాంధ్ర -కంభం : కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సాక్షి రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడల్లో ప్రతిభను కనబరచినందుకు జాతీయ స్థాయి క్రీడల్లో స్థానం సంపాదించుకుంది. ఇటీవల కర్నూల్ ఆదర్శ విద్య మందిర్‌లో అండర్ 19 క్రింద విభాగంలో జరిపిన రాష్ట్ర స్థాయిక్రీడల్లో తమ కళాశాల ఇంటర్ విద్యార్థిని ప్రతిభ కనబరచి జాతీయస్థాయిలో స్థానం సంపాదించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఏ సైమన్ విక్టర్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికయిన విద్యార్థిని సాక్షి డిసెంబర్ నెలలో రగ్బీ క్రీడను ముంబైలో ఆడనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినికి అధ్యాపకులు జీ.తిరుపతయ్య, ఆర్.శిరీష కుమారి, కళాశాల అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

వైద్యానికి సాయం చేయండి

విశాలాంధ్ర -తాళ్లూరు: తమ పిల్లలు ఇద్దరు వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ) వ్యాధితో బాధపడుతున్నారు. వైద్యం కోసం లక్షలు ఖర్చు అవుతున్నాయి. ఆదుకోవలసిన వారు ఆదుకోవటం లేదు. కనీసం పొలం అమ్మి అయినా సరే వైద్యం చేయించుకోవాలంటే జాయింట్ ఎల్పీఎంలో పడి అమ్మకానికి వీలు కావటంలేదని మాధవరం గ్రామానికి చెందిన కొడిమెల వెంకట రావు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో తన ఎస్ఎంఏ వ్యాధితో బాధపడుతున్న కుమారులను తీసుకువచ్చి ఆవేదన వ్యక్తం చేసారు. స్పందించిన తహసీల్దార్ బివి రమణా రావు తహసీల్దార్ కార్యాలయం బయటకు వచ్చి ఆవేదన విన్నారు. తక్షణమే పరిశీలించి సర్వే చేయించి న్యాయం చేస్తామని తెలిపారు. తమ వాటా 26 సెంట్లలో 13 సెంట్లు తమకు వస్తుందని, ఆ పొలంను 13 లక్షలకు అమ్మనని, త్వరగా న్యాయం చేస్తే రిజిస్ట్రేషన్ చేస్తే నగదు వస్తుందని వైద్యానికి ఉపయోగపడతాయని విన్నవించారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

10,450 పైగా పంట బోర్లు

విశాలాంధ్ర- తాళ్లూరు: మండలంలో 10.450 పైగా పంట బోర్లు ఉన్నట్లు వ్యవసాయాధికారి ప్రసాద రావు తెలిపారు. మండలంలో పలు పంట బోర్లను ఆయన పరిశీలించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి పంట బోర్లు ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. వీటి ద్వారా 25వేల ఎకరాలలో కీలక దశలలో నీరు అందుతున్నాయని అన్నారు. నీటిని, విద్యుత్‌ను పొదుగా వాడుకోవాలని రైతులను వ్యవసాయాధికారి కోరారు. వీఏపి సాయిరాం రైతులు పాల్గొన్నారు.

'గ్రంథాలయాల ప్రాముఖ్యత'పై వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయం నందు నాలుగవ రోజు జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన వచ్చిందని ఆ గ్రంథాలయ అధికారి బి.శకుంతల తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్, మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు చావ బోసును, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ సూపరింటెండెంట్ వి.బి.ప్రసాద్ లింగంలు విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు.

ప్రభుత్వ సబ్సిడీ దాణాను సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీటీసీ మారం

విశాలాంధ్ర -తాళ్లూరు: పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ దాణాను ఉపయోగించుకోవాలని జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి లు కోరారు. స్థానిక పశువైద్యశాల ఆవరణలో సోమవారం పాడి రైతులకు సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాణాను పంపిణీ చేసారు. పశుసంవర్ధశాఖ దర్శి ఏడీ డాక్టర్ ఎ పురుషోత్తం రాజు మాట్లాడుతూ మండలంలో 5 టన్నుల పశువుల దాణా సబ్సిడీపై మంజూరు అయినదని చెప్పారు. పూర్తి ధర రూ. 1110 కాగా, రైతు తమ వాటా రూ .555 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. మండలంలో వంద బ్యాగ్గులు పశువుల దాణా అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరు, తూర్పుగంగవరం పశువైద్యులు డాక్టర్ ప్రతాప్ రెడ్డి , డాక్టర్ వంశీ, రజానగరం, బెల్లంకొండ వారి పాలెం సర్పంచిలు వలి, పీ ఎస్ శ్రీకాంత్ రెడ్డి, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు మారం వెంకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజక వర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కందుల చేత కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు మార్కాపురం జిల్లా కేంద్రంగా తీసుకొని రావడమే తన ఆశయమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ రెండు మహోత్తర కార్యక్రమాలు పూర్తి కానున్నాయని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అందులో భాగంగా ఇటీవల రెండు సార్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సొరంగ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో వివిధ మండలాలకు నియమితులైన మండల పార్టీ అధ్యక్షులు ప్రమాణస్వీకారం జరిగింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఇబ్రాహీం, పార్టీ నాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు,మహిళలు వున్నారు.

స్వామిత్వ సర్వేలో పూర్తి వివరాలు తెలుసుకోండి

- ఎంపీడీఓ అజిత

విశాలాంధ్ర -తాళ్లూరు: స్వామిత్వ సర్వేలో తమ నివాసాలకు, ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఎంపీడీఓ అజిత కోరారు. మాధవరం గ్రామంలో సోమవారం సర్పంచి తాటికొండ రేణుక అధ్యక్షతన స్వామిత్ర సర్వే ఫేజ్ -2 లో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో జిల్లా నుండి అందిన సమాచారం మేరకు 473 పీపీఎంలను పరిశీలించి పూర్తి స్థాయిలో గ్రామ సభలో ప్రజల ముందు చదివి వినిపించారు. అందులో 152 మంది యజమానుల అంగీకారం తీసుకున్నారు. పలు అభ్యంతరాలను సభ దృష్టికి తెచ్చారు. డిప్యూటీ ఎంపీడీఓ నాగ మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట వేసిన ప్రతి ఒక్క రైతుకు డ్రిప్పు అవకాశం

విశాలాంధ్ర - తర్లుపాడు : ఉద్యాన శాఖ తరపు మార్కాపురం, తర్లుపాడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో సంబంధించిన వీఏఏ, వీహెచ్ఏలకు సోమవారం వ్యవసాయ సహాయకులకు, ఉద్యాన సహచరులకు, ఉద్యాన శాఖ సబ్సిడీ వివరాలు, డ్రిప్పు, స్ప్రిన్లర్ సంబంధించి వారి వారి టార్గెట్లకు అనుగుణంగా వారు చేయవలసిన పనిని వివరించడం జరిగినదని మార్కాపురం ఉద్యాన అధికారి రమేష్ దాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రిప్ సంబంధించిన జిల్లా కోఆర్డినేటర్ ఓబయ్య పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరు ఉండి పంట వేసిన ప్రతి ఒక్క రైతుకు డ్రిప్పు అవకాశం ఉన్నదని, తెలియజేయవలసిందిగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు సంబంధించిన వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

మహిళా రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - తర్లుపాడు : జాతీయ ఆహార భద్రత మిషన్, చిరుధాన్యాలు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ప్రయోజనాలపై తర్లుపాడు మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహిళ రైతులకు, చిరుధాన్యాల సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి.జోష్న దేవి నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం దర్శి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డాక్టర్ మానస రైతులకు వివిధ చిరుధాన్యాల పంటల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ రైతులు నేరుగా ముడి ధాన్యాన్ని విక్రయించడం కంటే ప్రాసెసింగ్ చేసి విక్రయిస్తే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.మహిళ రైతులు స్వయంగా చిరు ప్రాసెసింగ్ యూనిట్లు ద్వారా,వారు పండించిన ఉత్పత్తులను దళారులు లేకుండా స్వయంగా అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రాసెసింగ్ చేసిన ఉత్పత్తులు మంచి నాణ్యత కలిగి ఎక్కువ కాలం నిల్వ ఉండి, అవసరం డిమాండ్ ఉన్న సుదూర ప్రాంతాలకి ఎగుమతి చేసుకోవడానికి వీలు కలుగుతుందని రైతులకు ఆమె వివరించారు. మహిళల అభ్యుదయానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి వివిధ పథకాలను వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు కందులు, సెనగలు, మినుములు, పెసర పంటలను ప్రాసెస్ చేసి వివిధ రూపాల్లో రైతులు మార్కెట్ చేసుకోవచ్చని, తద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని ఆయన రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, వీఏఏ సావిత్రి, గ్రామ రైతులు,మహిళా రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వెల్లంకి లక్ష్మీనారాయణరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశ్రాంత అడిషనల్ ఎస్పీ వెల్లంకి లక్ష్మీ నారాయణరావు 98వ జన్మదిన వేడుకలు గుంటూరులోని వారి స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ ముఖ్య కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ జాయింట్ సెక్రటరీ సీహెచ్.చక్రపాణి, కోశాధికారి డాక్టర్ కెవి నారాయణ, రిటైర్డ్ డీఎస్పీ భూపాల్ సింగ్ తదితరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. వీరందరి నడుమ వెల్లంకి లక్ష్మీనారాయణరావు కేక్ కట్ చేశారు. లక్ష్మీనారాయణరావు నూరుసంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ ముఖ్య కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్మీనారాయణరావు పోలీస్ విభాగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి మంచి పోలీస్ ఆఫీసర్‌గా అందరి మన్ననలు పొందారని కొనియాడారు. 1951లో మద్రాస్ రాష్ట్రంలో సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికై రాయవేలూరు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేశారన్నారు. పేలుడు పదార్థాలలో నిష్ణాతులుగా పేరు పొందటంతో ఆయన ఎఫ్ ఎస్ ఎల్ లో కూడా పని చేశారని చెప్పారు. పవర్ సరఫరా విభాగంలో డీఎస్పీగా గుంటూరు, నరసరావుపేట, ఒంగోలులో పని చేశారని, అడిషనల్ ఎస్పీగా విశాఖపట్నంలో పని చేసి పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. రిటైర్డ్ ఎస్పీలు మేక రమేష్‌బాబు, వై.టి నాయుడు, రిటైర్డ్ డీఎస్పీ బోయపాటి వెంకటేశ్వరరావు, ఏపీవిశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు మాల కొండయ్య, రిటైర్డ్ ఐజీపీలు డాక్టర్ పీఆర్ నాయుడు, గౌరవాధ్యక్షులు ఆర్.ప్రభాకరరావు, ఆర్ఆర్ గిరీష్, ఇతర పోలీస్‌అధికారులు, ఆయన కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పి4 కుటుంబాలను ఆదుకోండి..

- గిరిజన యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పి 4 కుటుంబాలను ఆదుకునేందుకు గత జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మండలానికి చెందిన 10 మంది యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నారని గిరిజన యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చౌటూరు రమేష్ అన్నారు. ఆ కుటుంబాలలోని నలుగురు యువకులకు ఆర్థిక సాయం చేసే క్రమంలో కలెక్టర్ నిధుల నుండి ఒక్కొక్కరికి రూ.65,000 అందించి అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. అయితే అది ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడంతో గత నెల 24వ తేదీ న ఎస్టీల స్పెషల్ గ్రీవెన్స్ లో నూతన కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి జరిగిన విషయాన్ని వివరించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన అర్జీని కూడా ఆయన పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి బాధితులకు ప్రభుత్వ అధికారులు నుండి ఎలాంటి సమాచారం అందకపోవడంతో సోమవారం గ్రీవెన్స్‌లో నేరుగా కలెక్టర్‌ను కలిసి మరోసారి విన్నవించడం జరిగిందన్నారు. వెంటనే ఆయన స్పందించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి తో మాట్లాడి ఆ నలుగురికి త్వరలో ఆటోలు ఇప్పించడం జరుగుతుందని భరోసా ఇచ్చారన్నారు.

మహారుద్రునికి రుద్రాక్షలతో అభిషేకం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కార్తీక మాసం చివరి సోమవారం శివాలయాలలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామునుండే దేవాలయ ప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగిస్తూ ఓం నమఃశ్శివాయ నినాదంతో ఆలయ ప్రాంగణాన్ని హూరెత్తించారు. సోమవారం స్థానిక శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో ఆ మహా రుద్రునికి రుద్రాక్షలతో మహా అభిషేకాన్ని నిర్వహించారు. మధు టింబర్ డిపో యజమాని పడితపు మధు అభిషేకానికి సరిపడా రుద్రాక్షలను దేవాలయ అర్చకులకు అందించారు. ప్రధాన అర్చకుడు రావూరు రఘునందన్ ఆధ్వర్యంలో రుద్రాక్షలతో అభిషేకాన్ని కన్నుల పండుగగానిర్వహించారు. అనంతరం దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అన్నపరెడ్డి సాంబశివరావు సభ్యులు లక్ష్మిశెట్టి వెంకటనారాయణ ఆధ్వర్యంలో రాసంశెట్టి నాగాంజనేయులు, నంబూరు శ్రీనివాసరావు తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సోమవారం సచివాలయంలో ఆయనను కలిసి నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.నల్లబర్లీ కొనుగోలు - పెండింగ్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల వద్ద పెద్ద మొత్తంలో నల్లబర్లీ నిల్వగా ఉండడం, ఇటీవల వరదలతో పంట తడిసిపోవడం, సేకరణలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సేకరించిన పొగాకు బకాయిలు కోట్లు రూపాయల్లో పెండింగ్‌లో ఉండడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని తెలిపారు.రైతుల జీవనోపాధి దెబ్బతింటోందని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాంబట్లపాలెం పాఠశాలలో ఆధార్ క్యాంప్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆధార్ కార్డులో దొర్లిన తప్పులను సరిచేసుకునేందుకు వీలుగా రాంబట్లపాలెం గ్రామంలో సోమ, మంగళవారాలు ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. యూపీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించే ఈ క్యాంపులో ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధార్ కార్డులను అందించాలని ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలు తమ తమ ఆధార్ కార్డులను సరిచేసుకునేందుకు ఈ క్యాంపును వినియోగించుకోవాలన్నారు.

అనధికార నిర్మాణాలపై చర్యలు

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాల పట్టణంలో అనధికార నిర్మాణాలపై పురపాలక సంఘం కఠినంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా బిల్డింగ్ పర్మిషన్ లేకుండా పెరిగిపోతున్న రెండోవ అంతస్తు పెంట్‌హౌస్ నిర్మాణాలను అరికట్టేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించారు.ఇటీవల టౌన్ ప్లానింగ్ సిబ్బంది దర్బార్ రోడ్, వార్డు నెం.12లోని సర్వే నెం.348, 349 వద్ద అనుమతి పొందకుండ నిర్మాణంలో ఉన్న పెంట్‌హౌస్ సెంట్రింగ్‌ను గుర్తించారు. ఇది పూర్తిగా బిల్డింగ్ బై-లాజ్‌లకు విరుద్ధమని తేలడంతో వెంటనే ఆ సెంట్రింగ్‌ను తొలగించారు. పట్టణ విస్తరణ, భవన నిర్మాణాల్లో అనధికార చర్యలకు ఎటువంటి అవకాశం లేదని పురపాలక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

బీపీఎస్ గడువు ముగిసింది..ఇక రెగ్యులరైజేషన్ లేదు

ప్రభుత్వం జారీ చేసిన బిల్డింగ్ పెనాల్టీ స్కీం గడువు 31.08.2025తో ముగిసిన విషయం తెలిసిందే. 28.10.2025న విడుదలైన లేఖ ప్రకారం గడువు తేదీ తరువాత చేసిన అనధికార నిర్మాణాలను ఏమాత్రం రెగ్యులరైజ్ చేసేది లేదని కమిషనర్ అబ్దుల్ రషీద్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కొందరు నిర్మాణ దారులు నిబంధనలను పట్టించుకోకుండా అనధికారంగా పనులు కొనసాగిస్తుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- పట్టణ అభివృద్ధికి నిబంధనలు తప్పనిసరి

చీరాల వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రజలే ఎదుర్కొనే సమస్యలకు కారణమవుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. రోడ్ల వెడల్పులు, డ్రైనేజ్, భద్రతా నిబంధనలు ప్రకారం నిర్మాణాల్లో తప్పనిసరిగా పాటించాల్సి ఉంది.

పర్మిషన్ లేకుండా నిర్మించే ప్రతి ఇటుక పట్టణ భవిష్యత్ ప్రణాళికలను దెబ్బతీస్తుంది.కమిషనర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో, గడువు అనంతరం చేసిన ఏ నిర్మాణాన్నీ రెగ్యులరైజ్ చేయబడదని, ఇలాంటి నిర్మాణాలపై నిరంతర చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు చట్టబద్ధ మార్గంలోనే భవన అనుమతులు పొందాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

తహసీల్దార్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర - చినగంజాం : తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు జన్మదినం సందర్భంగా ప్రజాసంఘాల వారు ఆయనను ఘనంగా సత్కరించారు. చినగంజాం తహసీల్దార్ వారి కార్యాలయంలో ప్రజాసంఘాలవారు ప్రజా ప్రతినిధులు రెవెన్యూ వెలుగు ఇతర కార్యాలయాల సిబ్బంది అధికారులు ప్రభాకరరావును కలిసి కేక్ కట్ చేసి దుశాలువాలు పూలమాలలు బొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఏపి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు తెలగతోటి రాధాకృష్ణమూర్తి, కొమ్మాలపాటి బుజ్జిబాబు, జ్యోతి రోశయ్య, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ సంక్షేమసంఘం సభ్యులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ (ఏపీఎస్ ఆర్టీసీ) ఎస్సీ,ఎస్టీఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా కాంతారావు, అద్దంకి చైతన్య బధిరుల పాఠశాల డైరెక్టర్ పూనూరి ఆరోగ్యం, విద్యార్థినిలు, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల విజయ్‌బాబు, మెప్మా సిబ్బంది అనీల్ కుమార్, వెలుగు సీసీ ఎన్ శ్రీలక్ష్మి, మండల డీటీపీ నాయకులు శ్రీహరి ,రాఘవ ఇతర నాయకులు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర - రేపల్లె : నవంబర్ 26వ తేదీ బుధవారం సాయంత్రం 4గంటలకు విసికే పార్టీ ఆధ్వర్యంలో రేపల్లె అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ జరుగుతుందని సభ నిర్వహణ కమిటీ చైర్మన్ అందె శ్యామ్ తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని రేపల్లె అంబేడ్కర్ భవన్ లో సోమవారం ఆవిష్కరించారు. విభిన్న జాతులు, కులాలు, మతాలు, వున్న భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రయాసలకు వోర్చి డా. అంబేద్కర్ బిఆర్ అంబేద్కర్ అందించారని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో భారత రాజ్యాంగం ఆమోదం పొందిందనారు. విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె. విద్యాసాగర్ పేర్కొన్నారు. అంబేద్కర్ కృషికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు వేలాదిగా విచ్చేసి సభను జయప్రదం చెయ్యాల్సిందిగా నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బండికోళ్ల జాన్ రత్నబాబు, చందోలు సురేష్, వాగోలు రమేష్ బాబు, జ్యోతుల రమేష్ బాబు, చెరుకూరి లక్ష్మణ్, గురిందపల్లి అనిల్, తదితరులు కరపత్రం ఆవిష్కరణ పాల్గొన్నారు.

లారీ బోల్తా -డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : భీమవరం నుండి చినగంజాం రొయ్యల లోడుతో వెళుతున్న లారీ సోమవారం కనగాల వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై విచారణ జరిపారు. విద్యుత్ స్తంభం పడిపోవడంతో గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఇంకొల్లు : స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నందు ప్రతి సోమవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఈరోజు పేదలకు అన్నదానంతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కొంతమంది దాతలు సహకారంతో చేస్తున్నామని ఆలయ అర్చకులు మచ్చా నాగేశ్వరరావు తెలిపారు.

విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీస్‌పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బాపట్ల శాఖ గ్రంథాలయం నందు విద్యార్థినీ విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీస్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఏ.శివాజీ గణేష్ చెప్పారు. ఈ పోటీలకు వివిధ స్కూల్స్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. గ్రంథాలయ అధికారి నేటి సమాజంలో టెక్నాలజీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, దానికి తగ్గట్టుగా విద్యార్థిని విద్యార్థులు ఆ టెక్నాలజీని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. డిజిటల్ లైబ్రరీస్ వల్ల మనకు కావలసిన సమాచారం త్వరగా తెలుసుకోగలుగుతామని, టైం కూడా మనకు సేవ్ అవుతుందని తెలిపి ఉన్నారు. అందువల్ల ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీస్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ కి యులు గ్రంథాలయ సిబ్బంది చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యా పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంపై దాడి ఖండన

-వైసీపీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : హిందూపురంలో అధికార తెలుగు దేశం పార్టీ నాయకులు రెచ్చియి పాశావికంగా వైఎస్సార్సీపీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, మాజీ ఉపస భాపతి వైఎస్ఆర్సిపి పిఏసి మెంబర్ కోన రఘు పతిలు తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాశవిక దాడికి నిరసనగా జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణం జమ్ము లపాలెం ఫ్లైఓవర్ వద్దనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చెప్పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యాలయం పై టిడిపి నాయకులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఎవరూ ఏం చేయలేరనే రెచ్చిపోతున్నారని బాలకృష్ణ హిందూపురానికి ఎప్పుడో ఒకసారి వచ్చి వెళ్తున్నారని ఆరోపిస్తే దాడి చేస్తారా మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరని టీటీడీ నాయకులు రెచ్చిపోతున్నారన్నారు. ప్రశ్నించే వారిపై దాడి చేస్తే ఎవరూ భయపడరని అధికారం శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తించాలని ఈ దాడులు చూస్తుంటే నాగరిక సమాజంలో ఉన్నామా అనిపిస్తోందన్నారు. ఈ దాడిలో వైసీపీ కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్, వైఎస్సార్ విగ్రహాన్ని అక్కడే ఉన్న ఓ వాహనాని టీడీపీ నేతలు ధ్వంసం చేశారని అన్నారు. టీడీపీ నేతలు ను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ కార్యకర్తలు ప్రయత్నించగా వాళ్లపైనా దాడి జరిగిందన్నారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయని ఈ దాడిని వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండించిందని బాధ్యులపై చట్టపరం మైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరా రు. రేపల్లె వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్, వేమూరు నియోజకవర్గం సమన్వయ కర్త వరకూటి అశోక్ బాబు,పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, జోగి రాజా,మార్పు బెనర్జీ, సముద్రా లు గౌడ్,నక్క వీరారెడ్డి, గొర్రెముచ్చు పుష్ప రాజ్యం, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వ కట్టలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి: కోటేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వ భూములను కాలువ కట్టలను వాటిపై ఉన్న చెట్లు నరికి సొమ్ము చేసుకుంటూన్న వారికి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులుపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు అన్నారు. బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం పరిధిలోని పేరలి డ్రైన్ కట్టపై ఇసుక చెట్లు నరికి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు అయన అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని తమ సొంత ప్రయోజనాలు కోసం వాడుకుని కాలువ కట్టను ధ్వంసం చేస్తున్నారని వరదలు సంబంధించిన సమయంలో కాలువలు తెగి పోయే ప్రమాదం ఉందన్నారు. కాలువ కట్టపై ఉన్న తుమ్మ చెట్లను నరికేందుకు అనుమతి తీసుకుని తుమ్మ చెట్లతోపాటు సరివి,సుబాబుల్,వేప, కాలువ కట్టను కాపాడే చెట్లు నరికి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని పలు మార్లు అధికారులు దృష్టి తీసుకు వెళ్లిన కూడా అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారన్నారు. జిల్లా స్థాయి అధికారులు దీనిపై విచారణ జరిపి కాలువ కట్టను ధ్వంసం చేస్తూ, ఇసుక అమ్ముకుంటూ, అనధికారికంగా చెట్లు నరికి అమ్ముకుంటున్న వారిపై వారికి సహకరిస్తున్న సంబంధింత అధికారులుపై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు.

వృద్ధుల,సంక్షేమ చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని హైదర్‌పేటలో సోమవారం వృద్ధులు సంక్షేమ చట్టాల గురించి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. బాపట్ల మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్యానల్ అడ్వకేట్ బి.లీలాకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు,తల్లి తండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం- 2007 ప్రకారం వృద్ధులు వారియొక్క సంతానం లేదా చట్టబద్ధమైన వారసులు నుండి భరణం సంక్షేమాన్ని పొందేందుకు హక్కులు కల్పించబడ్డాయని వాటిని తిరస్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. మీడియేటర్ అడ్వకేట్ కె. రవిబాబు మాట్లాడుతూ వృద్ధులు తమ ఆస్థిని పిల్లలకు, వారసులకు బహుమతిగా లేదా బదిలీ చేసినప్పుడు , ఆస్తిని స్వీకరించిన వ్యక్తి తల్లిదండ్రుల యోగా క్షేమాలు చూడాలని అలా చేయని పక్షంలో ఆస్థి బదిలీని రద్దు పరిచి తిరిగి వృద్ధులకు చెందేలా చేసేందుకు డివిజనల్ స్థాయిలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశారని అవసరమైన సందర్భాల్లో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాని చెప్పారు. ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ ప్యారా లీగల్ వాలంటీర్ నల్లమోతు శామ్యూల్ జాన్సన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాణి సుమన్విత, నక్కా జయశీలరావు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో టిడిపి నాయకుడు యామల వీర కోటేశ్వరరావు కూతురు ఇటీవల వివాహం జరగగా సోమవారం నూతన వధువును మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించారు. అలాగే గుత్తా రోశయ్య కుమారుడి ఇటీవల వివాహం జరగగా సోమవారం రిసెప్షన్‌కు మంత్రి హాజరై వధూవరులను త్రివిక్రమ్ నవ్యాలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తపాలెం గ్రామ టిడిపి నాయకులు చల్లగుండ్ల వెంకట స్వామి కుమారుడు వివాహం జరగగా సోమవారం గృహానికి వెళ్లి నూతన వధూవరులను వీర కోటేశ్వరరావు హరితలను మంత్రి గొట్టిపాటి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, డిసిసి ప్రెసిడెంట్ కోయి పేరయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు మల్లీ నీటి గోవిందరావు ,వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు ఉన్నారు.

సజ్జాపురంలో....

విశాలాంధ్ర - సంతమాగులూరు : సజ్జాపురం గ్రామానికి చెందిన తేలప్రోలు సుబ్బారావు కుమారుడు వివాహం ఇటీవలే జరిగింది. సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక నేతలతో కాసేపు సరదాగా మాట్లాడారు.

బాధితులకు న్యాయం జరగాలి

ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బాధితులకు చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలను పరిష్కరించాలని ఎస్పీ ఉమామహేశ్వర్ పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించని పోలీస్ అధికారులపై శాఖ పరమైన చర్యలకు ఉపక్రమిస్తామని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికప రమైన అంశాలు ఇతర పలు సమస్యలతో మొత్తం 63 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి. రామాంజనేయులు , ఎస్‌బి-2 ఇన్స్పెక్టర్ ఎమ్. రాంబాబు , పిజిఆర్ఎస్ సెల్ ఉమెన్ ఎస్సై లక్ష్మీరాజ్యం ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుల అవసరం కోసమే న్యాయ సహాయం

విశాలాంధ్ర - పర్చూరు : వృద్ధుల అవసరం మేరకు న్యాయ సహాయం కోర్టు ద్వారా అందుతుందని పర్చూరు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూరిమెట్ల జాన్ బాబు తెలిపారు. స్థానిక నేతాజీ వృద్ధుల ఆశ్రమంలో సోమవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. న్యాయవాది జాన్ బాబు మాట్లాడుతూ వృద్ధులకు చట్టాలపై అవగాహన ఉండాలని, వృద్ధులను సంరక్షించే బాధ్యత పిల్లలకు ఉన్నదని, వారు నిర్లక్ష్య ధోరణితో ఉన్నప్పుడు వృద్ధులు కోర్టును ఆశ్రయించినట్లయితే ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు .ఆశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. సమావేశంలో సంఘం సంయుక్త కార్యదర్శి కాసా అశోక్ కుమార్, న్యాయవాది పవన్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు నర్రా శివకుమారి, వృద్ధులు ఉన్నారు.

వలసదారుల విద్యార్థులకు సీజనల్ హాస్టల్

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి మండలంలోని వలసదారుల విద్యార్థుల కొరకు కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా వారు 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి చీమకుర్తి మండలం పడమటి నాయుడుపాలెం గ్రామంలో సీజనల్ హాస్టల్ ప్రారంభించుటకు అనుమతించడం లభించింది. పడమటి నాయుడుపాలెం గ్రామం చీమకుర్తి మండలం నందు సీజనల్ హాస్టల్ ప్రారంభించుటకు స్వచ్ఛంద సంస్థలు మరియు దరఖాస్తులు 15-11-2025 నుండి 22-11- 2025 వరకు అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సమగ్ర శిక్ష ఒంగోలు వారి కార్యాలయం నందు స్వీకరించబడునని ఏవైనా వివరములు కొరకు ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష ఒంగోలు వారి ఫోన్ నెంబర్: 9505032613కు సంప్రదించాలని అధికారులు వారు కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు

విశాలాంధ్ర - కొల్లురు : 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొల్లూరు, అనంతవరం శాఖ గ్రంథాలయంలో సోమవారం జూనియర్ ,సీనియర్లకు వారికి నచ్చిన దేశభక్తి గీతాలు అనే అంశంపై పోటీలు గ్రంథాలయాధికారి వై రాంబాబు ,జి కనకదుర్గ లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పి జగదీష్,టి వెంకటగోపయ్య ,వి మౌనిక ,పి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి రోజు గ్రంథాలయం సందర్శించి పుస్తక పఠనం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులు గ్రంథాలయాలు ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు.

ఉచిత టెట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -కంభం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ నిర్వహించే 30 రోజుల ఉచిత టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ పరీక్షకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థులకు ఈ శిక్షణ బహుళ ప్రయోజనకరంగా ఉంటుందనీ, మైనారిటీ విద్యార్థులకు ఉర్దూ మరియు తెలుగు మాధ్యమాలలో శిక్షణ ఇస్తారని ఎంఈవో తెలిపారు.వివరాలకు 9492716638 నంబరును సంప్రదించాలన్నారు.

నేటినుండి టీచ్ టూల్ శిక్షణ

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18, 19 తేదీలలో మండలంలోని టీచ్ టూల్ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు.మండలంలోని టీచ్ టూల్ పరిశీలకులు అందరూ శిక్షణా కేంద్రానికి వచ్చేటప్పుడు టీచ్ టూల్ మాన్యువల్ తీసుకుని, ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

భైరవకోన సందర్శించిన మాధవప్రసాద్

విశాలాంధ్ర-సిఎస్ పురం : కార్తీకమాసం సందర్భంగా జిల్లాలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం భైరవకోనను శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ సోమవారం సందర్శించారు. అక్కడి జలపాతం, దేవస్థానం అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన, భైరవకోన ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముప్పాళ్ల శ్యాంసుందర్రాజు ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు భైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాదేవి, నగరేశ్వర స్వామి శివలింగాలను దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి, మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం తరఫున శేషవస్త్రంతో మాధవప్రసాద్‌ను సత్కరించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కళాశాల డీన్ డాక్టర్ వీరన్న గౌడ్

విశాలాంధ్ర-సిఎస్‌పురం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు.సోమవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 లో భాగంగా మూడవరోజు పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణంలో మరియు శీలంవారిపల్లి గ్రామంలో రోడ్లను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోని ప్రజలకు సూచించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన అవినీతిపై

విచారణాధికారిని నియమించాలి

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాగులూరి సత్యనారాయణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గత దశాబ్ద కాలంగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారిని నియమించి విచారించాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాగులూరి సత్యనారాయణ కోరారు. ఆ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలంగా ఆలయ జమాఖర్చులకు సంబంధించి రికార్డులు సైతం సక్రమంగా లేవన్నారు. కరోనా సమయంలో రెండేళ్లపాటు ఎలాంటి ఉత్సవాలు నిర్వహించిక పోయినా నిర్వహించినట్లుగా చూపి స్వామివారి సొమ్మును దేవదాయశాఖ అధికారులు స్వాహా చేశారన్నారు. ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తప్పుడు పొద్దులు చూపగా ఇన్స్పెక్టర్ సైతం ఆ అక్రమాలను సక్రమమే అని రూఢీ పరుస్తూ, అడిట్ను సైతం తప్పుదారి పట్టించారన్నారు. తక్షణమే ఓ అధికారిని నియమించి స్వామి వారి సొమ్మును స్వామివారికి చెందేలా చూడాలని కోరారు. కాగా ఇదే సమయంలో మట్టిగుంట శివాలయంలోనూ, అప్పటి ఆలయ ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు భారీగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. దీంతో తప్పు ఒప్పుకొన్నట్లు తెలిసింది. అయితే నగదు మాత్రం రికవరీ కాలేదు. ఉప్పుగుండూరు గ్రూపు దేవాలయాల పరిధిలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నా, ఆశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం గమనార్హం. కలెక్టరైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శాస్త్రవేత్త మానస

విశాలాంధ్ర-పెద్దారవీడు : రైతులు తాము పండించిన పంటలకి విలువ జోడిస్తేనే అధిక ధరలు వస్తాయని దర్శి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మానస సూచించారు. మండలంలోని గోబ్బురు గ్రామంలోజరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను డైరెక్ట్ గా మధ్యవర్తులకి అమ్ముకోకుండా వాటిని వినియోగదారులకి అనుకూలమైన రూపం లో మార్చి అమ్మాలని కోరారు. రైతులు సంఘాలుగా ఏర్పడి సబ్సిడీ పథకాలని వినియోగించుకోవాలని కోరారు. చిరుధాన్యాని సాగు చేయాలనీ వాటిని బియ్యంగా మార్చితే మంచి విలువ వస్తుందని చెప్పారు. కరోనా తర్వాత ఆరోగ్యం మీద అవగాహన పెరిగి చిరుధాన్యాలు, పండ్ల వినియోగం పెరిగిందన్నారు. మండల వ్యవసాయధికారి ఎన్.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మార్కాపురం మార్కెట్ యార్డ్ లో ప్రత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, నల్ల బర్లీ పొగాకు సాగు చేయరాదని, ఒప్పంద పత్రాలుంటేనే తెల్ల బర్లి,బ్యార్ని పొగాకు సాగు చెయ్యాలని కోరారు.కంది పంటలో సస్య రక్షణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి వి.సౌజన్య,గ్రామ వ్యవసాయ సహాయకురాలు జి.హైమావతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో డి.ఆర్.డి.ఏ వెలుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ వెలుగు ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, రుణాలు అందించాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. బాధ్యతగా పనిచేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

నేటి నుండి టీచ్ టూల్ శిక్షణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని టీచ్ టూల్ పరిశీలకులకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 18, 19 తేదీలలో రెండు రోజులు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంఈవోలు ఎన్ మధుసూదన్ రెడ్డి, సీవీ రమణారెడ్డి లు తెలిపారు. మండలంలోని టీచ్ టూల్ పరిశీలకులందరూ టీచ్ టూల్ మాన్యువల్ తో ఉదయం 9 గంటలకు శిక్షణా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.3,17,314

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయానికి ఆదివారం ఆదాయం 3,17,314 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా జమ రూ. 1,02, 706లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా జమ రూ. 76,340లు, శాశ్వత అన్నదాన పథకానికి విరాళం ద్వారా రూ. 1,00,204లు, మహా ప్రాకార నిర్మాణం నకు రూ.10,000లు స్వామి వారి పంచామృత అభిషేకం నకు రూ.22,064లు శ్రీ స్వామి వారికి శ్రీ పాద కానుకలు ద్వారా రూ.6,000లు వచ్చినట్లు తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి చిలంకూరు గ్రామానికి చెందిన మిరియం రామారావు పార్వతి దంపతులు కుమారు లు వెంకట కిషోర్‌బాబు 40 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర-దర్శి: దర్శి మానవత సంస్థ మానవత్వం చాటుకొని స్థానిక అద్దంకి రోడ్ లోని ఎస్టీ కాలనీకి చెందిన కామంచి రవి ఇటీవల ప్రమాదానికి గురై కుడి మోకాలు కింది భాగం తీసివేయడం జరిగింది. అతని దీన పరిస్థితిని గమనించిన దర్శి మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చికిత్స నిమిత్తం రూ 5000 చెక్కు ఆత్మీయ సహకారం ఆర్థిక సహాయం అతని భార్య సుధారాణికి అందజేయడమైంది. సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్ కన్వీనర్ డి.వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శికె. శ్రీనివాస్ రెడ్డి , అధ్యక్షులు సిహెచ్. బసవయ్య ప్రధాన కార్యదర్శి జి.వేణు, ట్రెజరర్ సిహెచ్. తిరుపతి రెడ్డి, డైరెక్టర్స్ ఎస్ కె. ఖాదర్ మస్తాన్ ,ఆర్.రామకోటిరెడ్డి, సంగు కొండలు, సిహెచ్ రోశారావు,అతిథులు నీరుకట్టు శ్రీనివాస్ మరియు సంస్థ సభ్యులు మారుతీ కిరణ్,డి. నాగరాజు,ఆర్.నారాయణ, ఆర్. రామసుందరం,కె.చెంచయ్య పాల్గొన్నారు.

SHAMS-UL-ULOOM COLLEGE OF EDUCATION (B.Ed)

(RECOGNISED BY N.C.T.E & AFFLIATION TO ANDHRA KESARI UNIVERSITY, ONGOLE ONGOLE ROAD, PODILI(M), PRAKASAM DT.AP.523240
Mail ID:shamsululoombed poidili@gmail.com COLLEGE CODE: SUUP

B.Ed. ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY-B(25%) UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY -A)

Applications are invited from Ed CET-2025 qualified or non **EDCET** candidates seeking into two years **B.Ed** course for the year of **2025-27.** Applications can be obtained from the college website or offline in person at working hours and also apply through online or offline with paying of registation fee for **CAT-B seats. CAT-B, spot** addmissions will be conducted at college from **16-11-2025 To 17-11-2025.** Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Ph: 9030412757,9490377760 Secretary & Correspondent

ప్రజల ఆరోగ్య రక్షణలో సీఎంఆర్ఎఫ్ కీలక పాత్ర

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర – మార్టూరు : ప్రజల ఆరోగ్య రక్షణలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర చికిత్సకు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది జీవనాధారంగా ప్రాణదాతగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన యలాగా అంజమ్మకి అత్యవసర వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,40,000ల ఎల్ వోసి ని ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య సహాయం అవసరమైనా, నా కార్యాలయం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించేందుకు నేను స్వయంగా పర్యవేక్షిస్తానని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజాసేవా చిహ్నం" అని అన్నారు. అంజమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, నాయకులు బేతపూడి సురేష్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకు కళాజాత

విశాలాంధ్ర – ఇంకొల్లు : బాపట్ల జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఇంకొల్లు శాఖ ఆధ్వర్యంలో కొనికి సొసైటీ, గ్రామంలో సహకార బ్యాంకు అందించే రైతు రుణాలు ధన వృద్ధి యోజన పథకం, బంగారంపై రుణాలు వంటి వాటిపై కొణికి, చుట్టుపక్కల గ్రామాలలో ఎడవల్లి చిరంజీవి కళాబృందం వారిచే కళాజాత జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పంగులూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర – జె.పంగులూరు : మండల తహశీల్దార్ అధ్యక్షతన జెపంగులూరు తహసీల్దార్ కార్యాలయనందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా మండలం లోని వివిధ గ్రామాల నుండి భూమి కొలత కొరకు 3, బర్త్ సర్టిఫికేట్ కొరకు 2 మొత్తం 5 అర్జీలు వచ్చినవని తహసీల్దార్ పోపూరి సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు హాజరై మీ సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా ప్రజలకు తెలియజేస్తున్నా మన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు

విశాలాంధ్ర – నిజాంపట్నం : గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలని గ్రంథాలయ అధికారి ఎన్. విజయలక్ష్మి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిజాంపట్నం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనపు అలవాటును పెంపొందించి, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే వేదికగా ఈ పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ఆలోచింపజేసిన కళాజాత

విశాలాంధ్ర – సంతమాగులూరు : సైబర్ నేరాలు, లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కళాజాత బృందం విద్యార్థులకు సూచించారు. సోమవారం ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, నాబార్డు వారి సౌజన్యంతో సంతమాగులూరు బ్రాంచి ఆధ్వర్యంలో కొమ్మాలపాడు సొసైటీ పరిధిలోని మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాజాత ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు బ్రాంచ్ మేనేజర్ ఉమా, సొసైటీ ప్రెసిడెంట్ కోయ నరసింహారావు హాజరయ్యారు. ఈసందర్భంగా పిల్లలకు సైబర్ నేరాలు, లోన్ యాప్స్ ద్వారా కలిగే నష్టాలు గురించి వివరించారు. అలాగే వారి తల్లిదండ్రులకు బ్యాంకు ఖాతాల ఉపయోగాలు, పొదుపు లోన్లు, డిపాజిట్లు తదితర అంశాలపై పాటల రూపంలో వి.రాజారాం కళాజాత బృందం అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు షేక్ కాశిం సైదులు, సూపర్ వైజర్ ఏడుకొండలు నాయక్, సొసైటీ సీఈఓ నూనె సునీల్ కుమార్, కోయ శివకోటి పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైలుపేట నాలుగవ సచివాలయం నందు మెయింటన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 గురించి సంస్థ యొక్క ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు వారి యొక్క భద్రత, వారికి వసతి, పౌష్టికాహారం, వైద్య భద్రత, ప్రభుత్వ రంగ సంస్థల్లో వారికి కల్పించబడే రాయితీలు గురించి వివరించారు. సీనియర్ సిటిజన్ల పట్ల అత్యవసరమైన న్యాయ సేవలు టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని వారి పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని వివరంగా తెలియపరిచారు. అదేవిధంగా మీడియేషన్ అడ్వకేట్ చొప్పకట్ల ఆంజనేయులు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఆ ప్రాంత సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రావుకు సేవా రత్న పురస్కారం

విశాలాంధ్ర – రేపల్లె : ఆస్ప భారత్ వరల్డ్ ఆక్యుపంచర్ దినోత్సవం సందర్భంగా విజయవాడ అశోకనగర్‌లోని ఇండియన్ హెూమ్ కేంద్ర కార్యాలయంలో దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు అందించిన 42 మందికి సేవా రత్న వైద్యరత్న అవార్డులతో సత్కరించారు. రేపల్లె పట్టణానికి చెందిన జగన్మోహన్‌రావు గత 30 సంవత్సరాల నుండి తైక్వాండో, యోగా సేవలు చేసినందుకు ఎంతో మందికి క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి యోగా ద్వారా ఎంతో మందికి ఆరోగ్యం ఇచ్చినందుకు గత సంవత్సరం నుంచి ఆకుపంచర్లో రంగంలో క్యాంపులు నిర్వహిస్తున్నందుకు జగన్మోహన్ రావు సేవలు గుర్తించి ఆస్ప భారత్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అధ్యక్షులు ఎన్ రవి చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు. జగన్మోహనరావుకు మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, రేపల్లె మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావులు అభినందించారు.

శివయ్యకు విశేష అభిషేకాలు

విశాలాంధ్ర – చీరాలరూరల్ : కార్తీక మాస ఆఖరి సోమవారం పర్వదిన సందర్భంగా చీరాల, పేరాలలో ఉన్న శివాలయాల్లో శివయ్యకు విశేష అభిషేకాలు, ప్రత్యేక అర్చనలను ఆలయ అర్చకులు స్వర్ణ దివాకర శర్మ, కారంచేటి రాజశేఖర శర్మలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు, మహిళలు స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. స్వామి వార్ల విశేష అలంకరణ సుందర రూపాన్ని చూసి భక్తులు పులకించి పోయారు.

అర్జీదారులకు భోజనం పెట్టడం సంతోషదాయకం

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర – బాపట్ల : అర్జీదారులకు కడుపునిండా భోజనం పెట్టడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన అర్జీదారులకు రెడ్ క్రాస్, కలెక్టరేట్ ద్వారా కలిసి ఉచితంగా భోజనం అందిస్తున్న కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 180 అర్జీలు రాగా, వారితో పాటు వచ్చిన ఇద్దరు, ముగ్గురికి భోజనం అందించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కలెక్టరేట్ నుండి అందిస్తున్న ఆర్థిక సహాయం ద్వారానే రెడ్ క్రాస్ సమస్త ఉచిత భోజనాన్ని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహిస్తున్నా మన్నారు. భోజన పదార్థాలను పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా అంటూ... భోజనం చేస్తున్న అర్జీదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చాలినంత వడ్డిస్తున్నారా, అన్నం, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు. ఏ ప్రాంతాల నుంచి అర్జీ ఇవ్వడానికి వచ్చారు అంటూ పలువురుని అడిగి తెలుసుకున్నారు. వడ్డిస్తున్న ఆహార నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. అక్షయపాత్ర నుంచి తెప్పించిన నాణ్యమైన, రుచిగల ఆహారాన్ని అర్జీదారులకు ఇస్తున్నామని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి సోమవారం 300 నుంచి 400 మంది వరకు ఉచితంగా భోజనం పెడుతున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రజల కోసం రెడ్ క్రాస్ సంస్థ ముందుముందు ఇలానే పని చేయాలని కలెక్టర్ సూచించారు.

సీపీఐ రామకృష్ణ కుమార్తె దంపతులకు

ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు

విశాలాంధ్ర – చీరాలరూరల్ : సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కె.రామకృష్ణ – సుజాత దంపతుల కుమార్తె సాయి లీలా – సాయి కృష్ణల వివాహ రిసెప్షన్ వేడుక విజయవాడ ఎంజీ రోడ్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.